RNI No - APTEL/2022/81596

janodaya

# జనోదయ

కరీంనగర్ శుక్రవారం 26.12. 2025 సంపుటి : 03 సంచిక : 25 పేజీలు : 08 వెల: రూ.5

Karimnagar Friday 26.12.2025 Volume: 03 Issue 25 Pages 08 Cost 5/

తెలుగు దినపత్రిక

## జీహెచ్ఎంసీలో ఆరు కొత్త జోన్లు




హైదరాబాద్ మహానగర పాలక సంస్థ డీలిమిటేస న్‌కు సంబంధించి తుది నోటిఫికేషన్ విడుదలైంది. డివిజన్ల సంఖ్యను 300లకు పెంచుతూ.. ప్రస్తుతమున్న ఆరు జోన్లను 12కు, ఇదివరకున్న 30 సర్కిళ్లను 60కి పెంచుతూ నోటిఫికేషన్ వెలువరించింది. 6

# జర్నలిస్టుల మధ్య విభజన తగదు

## జీవో నంబర్ 252ను మార్చాల్సిందే

- పోరుబాటలో జర్నలిస్టులు
- వివాదాన్ని కొనితెచ్చుకున్న రేవంత్ సర్కార్

జర్నలిస్టుల ఆశలపై నీళ్లు చల్లేలా, ఒక్క జీవోతో 10 వేల మంది అక్రిడిటేషన్లకు కోత విధిం చేలా తీసుకువచ్చిన జీవో నంబర్ 252ను తక్షణమే సవరిం చాలని జర్నలిస్ట్ సంఘాలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నాయి. ప్రభు త్వం నూతన అక్రిడిటేషన్ల జారీ కోసం ఇచ్చిన జీవో నంబర్ 252లోని నిబంధనలతో జర్నలిస్టు సమాజానికి తీరని నష్టం జరుగుతుందని ఆందో ళన వ్యక్తం చేస్తున్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రెండేం డ్లుగా కొత్త అక్రిడిటేషన్లు మంజూరు చేయకుండా, ఇప్పుడు అడ్డ గోలుగా ఉత్తర్వులు ఇవ్వడం దారుణమని జర్నలిస్టు సంఘాలు మండిపడు తున్నా యి.. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండే జర్నలిస్టుల మధ్య విభజ న చేసి, విభేధాలకు తావిచ్చేలా నిబంధ నలను జీవోలో పొందు పరిచింది. జర్నలిజా నికి రెండు కళ్లలాంటి డెస్క్, ఫీల్డ్ జర్నలిస్టు లుగా విభజ న చేయ డం సరికాదనే అభిప్రాయం జర్నలిస్టు వర్గాల్లో వ్యక్తమవుతోంది. 7






కె.ఆర్ ఉన్నమాట

- జీవో 252 ఎవరి ప్రమేయంతో జారీ
- సిండికేట్ మీడియాల మాయలో ఉంటే అంతే
- విలేకరి నుంచి పేపర్‌బాయ్ దాకా అంతా జర్నలిస్టులే
- అందరికీ అన్ని సంక్షేమ ఫలాలు అందాల్సిందే
- మీడియాలంటే కార్పోరేట్ మీడియాలే కాదు..
- జర్నలిస్టులంటే సిండికేట్ భజన జర్నలిస్టులే కాదు

## సీఎంవో నుంచి జయేశ్‌రంజన్ అవుట్

- ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఉద్వాసన
- మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ విభాగానికి బదిలీ
- రాష్ట్రంలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు



రాష్ట్రంలో మరోమారు ఐఏఎస్ అధికారులు భారీగా బదిలీ అయ్యారు. ఈ మేరకు గురువారం రాత్రి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. తాజా బదిలీల్లో సీనియర్ ఐఏఎస్ అధికారి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న జయేశ్ రంజన్‌ను సీఎంవోనుంచి ఉద్వాసన పలికారు. మెట్రోపాలిటన్ ఏరియా స్పెషల్ చీఫ్‌సెక్రటరీగా జయేశ్ రంజన్‌ను నియమించారు. ఆయన పర్యాటక శాఖ స్పెషల్ సీఎస్‌గా కూడా కొనసాగనున్నారు. 5

## ఇద్దరు మంత్రుల

# వేలకోట్ల అక్రమార్జన

## వారిపై కేంద్ర దర్యాప్తు సంస్థ నిఘా

- ఆ ఇద్దరు మంత్రులకు జైలు తప్పదు
- కేంద్ర మంత్రి బండి సంచలన ఆరోపణ

- కేసీఆర్ మీద రేవంత్ భాష సరైంది కాదు
- తెలంగాణాకు పట్టిన పెద్ద శని కేసీఆర్ కుటుంబమే
- కాబట్టే ప్రజలు ఫామ్‌హౌస్‌కు పరిమితం చేశారు

4

రాష్ట్రంలో ఇద్దరు మంత్రులు వేల కోట్ల అక్రమ ఆస్తులు కూడబెట్టుకుంటున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. వారిపై ఇప్పటికే కేంద్ర దర్యాప్తు సంస్థల నిఘా ఉందన్నా రు. ఎప్పటికై నా ఆ ఇద్దరు రాష్ట్రమంత్రులు జైలుకె ళ్లడం ఖాయమని సంచలన కామెంట్స్ చేశారు. గురువారం మీడియా తో నిర్వహించిన చిట్‌చా ట్‌లో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై కేంద్ర ప్రభుత్వం వద్ద అధారాలు ఉన్నాయన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని కొంత మంది మంత్రు లు వేల కోట్ల భూములను అమ్ముకుంటున్నారని.. దీన్ని ఎప్పటికైనా బయటపెడతామని హెచ్చరిం చారు. ఇద్దరు లేదా ముగ్గురు మంత్రులు జైలుకె ళ్లడం ఖాయమని ఆయన చెప్పారు.



## బాసర గోదావరిలో గుర్తు తెలియని మృతదేహం



జనోదయ,భైంసా,డిసెంబర్ 25:

బాసర గోదావరి నదిలో ప్రధాన రహదారి బ్రిడ్జి సమీపంలో గురువారం ఒక పురుషుడి మృతదేహం లభ్యమైనట్లు బాసర సీఐ సాయికుమార్ తెలిపారు. మృతుడు నల్లని కార్గో పాంట్, షర్టు ధరించి ఉన్నాడని మృతదేహం పూర్తిగా కుళ్లిపోయి గుర్తుపట్టలేని విధంగా ఉందని సీఐ పేర్కొన్నారు. మృతుడు మహారాష్ట్రకు చెందినవాడిగా అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, పోస్టుమార్టం నిమిత్తం భైంసా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో భద్రపరచమని, మృతదేహం ఆచూకీ తెలిసినవారు బాసర పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని సిఐ కోరారు.

## బాసర నుండి నవీపేట్‌కు అయ్యప్ప స్వాముల పాదయాత్ర



జనోదయ,భైంసా,డిసెంబర్ 25:

బాసర మండల కేంద్రంలో మాలధారణ చేపట్టిన అయ్యప్ప స్వాములు నిజామాబాద్ జిల్లాలోని నవీపేట మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయం వరకు పాదయాత్ర చేపట్టారు. గురువారం బాసర శ్రీ సరస్వతి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, గురుస్వాముల ఆధ్వర్యంలో భజన సంకీర్తనలు చేస్తూ యాత్రగా బయలుదేరారు. నవీపేట చేరుకున్నాక అయ్యప్ప స్వామివారిని దర్శించుకుని ఆలయ ప్రాంగణంలో డాక్టర్ సంతోష్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన భిక్ష (అన్నదానం) కార్యక్రమంలో పాల్గొంటారని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## మహిళ భవనానికి రూ.10 లక్షల నిధులు మంజూరు

### మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి

జనోదయ,భైంసా,డిసెంబర్ 25:



కుంటాల మండలంలోని అంబకంటి గ్రామంలో మహిళ సంఘం భవన నిర్మాణానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రూ.10 లక్షల నిధులు మంజూరు చేసినట్లు ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి తెలియజేశారు. గురువారం భైంసా పట్టణంలోని తన కార్యాలయంలో అంబకంటి సర్పంచ్ రాణి ప్రవీణ్ పాలకవర్గ సభ్యులకు నిధుల ప్రొసీడింగ్ కాపీని అందజేశారు. మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలన్నది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, మహిళలు అన్ని విధాల ముందుండి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.ఈ భవనం మహిళా సంఘాల బలోపేతానికి దోహదపడుతుందని ఆయన సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు గ్రామస్తులు మహిళా సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూరియా యాప్‌తో ఇబ్బందులు

జనోదయ, మల్లాపూర్, డిసెంబర్ 25:



జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం నడికుడ గ్రామంలోని రైతులు కొందరు నవంబర్ 27 వ తారీఖున ఎవరికి ఎంత యూరియా అవసరం ఉందో అన్ని బస్తాల యూరియా కొరకు డబ్బులు పోగుచేసి సిరిపూర్ పీఏసీఎస్ వారికి ఇచ్చామన్నారు.ఈ డబ్బులతో డిసెంబర్ 20వ తారీకున నడికుడలో 450 యూరియా బస్తాలు దింపి వెళ్లగా, డిసెంబర్ 25వ తారీఖున సిరిపూర్ పీఏసీఎస్ సిబ్బంది రైతులకు యూరియా బస్తాలు పంపిణీ చేయడానికి వచ్చి మీరు కట్టిన డబ్బులతో సంబంధం లేదు మేము మాకు ఈ యాప్‌లో చూపించిన విధంగా యూరియా బస్తాలు పంపిణీ చేస్తామని చెప్పగా రైతులు ఆందోళన చేశారు. మా దగ్గర డబ్బులు తీసుకుని డిడి కట్టి మేము డబ్బులు చెల్లించి దాదాపు ఒక నెల కావస్తుంది ఇప్పుడు మీరు యాప్ లో చూపించిన విధంగా ఎలా ఇస్తారు. అలాంటప్పుడు రైతుల డబ్బులతో డీడీలు ఎలా కడతారు. సొసైటీ డబ్బులతో డిడి కట్టి యూరియా బస్తాలు తెప్పించాలి కదా అని సిబ్బందిని నిలదీశారు. అదేవిధంగా డబ్బులు కట్టని రైతులు గ్రామంలోని రైతులందరికీ తెలియజేసి మీరు డబ్బులు తీసుకోవాలి కానీ కొంతమంది రైతుల దగ్గరే డబ్బులు ఏవిధంగా తీసుకుంటారు. ఇప్పుడు మాకు కూడా యూరియా బస్తాలు కావాలి అని నిలదీశారు. ఇట్టి విషయంపై మల్లాపూర్ ఏవోని ఫోన్లో వివరణ అడగగా రైతుల వద్ద నుండి డబ్బులు తీసుకోవద్దని ఇదివరకే మేము పీఏసీఎస్ సిబ్బందికి తెలిపామన్నారు. చివరగా రైతుల ఆందోళనతో పీఏసీఎస్ సిబ్బంది యూరియా యాప్ లో చూపించిన విధంగా డిసెంబర్, జనవరి కలిపి రైతులకు యూరియా బస్తాలు పంపిణీ చేసి శాంతింప చేశారు. ఈ యాప్‌లో విచిత్రమే మిటంటే 3 గుంటల సాగు భూమికి రెండు యూరియా బస్తాలు, 4 గుంటల సాగు భూమికి మూడు యూరియా బస్తాలు యాప్‌లో చూపించడం విడ్డూరంగా ఉందని, 40 గుంటల మొక్కజొన్న సాగు భూమికి మాత్రం కేవలం 4 యూరియా బస్తాలే చూపించడం విడ్డూరంగా ఉందని మొక్కజొన్న రైతులు ఆందోళన చేశారు.

## మంచిర్యాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



జనోదయ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 25

మంచిర్యాల కార్పోరేషన్ పరిధిలోని హమాలివాడలోని మరియు ఎంసీసీ సీఎస్ఐ చర్చిల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో చిమంచిర్యాల ఎమ్మెల్యే సతీమణి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్‌సాగర్ రావు చిన్నారులతో కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం చర్చి పాస్టర్ మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుకి ఆ ఏసుక్రీస్తు దేవుడి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఉండి మంచిర్యాల నియోజకవర్గాన్ని ఇంకా మరెన్నో అభివృద్ధి పనులను చేయాలని మనస్ఫూర్తిగా ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## వాజ్‌పేయి ఆశయాలను కొనసాగిద్దాం



### బిజెపి మండల అధ్యక్షుడు ఆకుల శశి కుమార్

జనోదయ,పెద్దపల్లి/8వ కాలనీ డిసెంబర్ 25:

దేశానికి స్పష్టమైన దిశానిర్దేశం చేసిన మహానేత అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతిని పురస్కరించుకుని గురువారం జిల్లాలోని 8వ కాలనీ బీఎంఎస్ కార్యాలయంలో కార్యక్రమం ఘనంగా జరిగింది. భారతీయ జనతా పార్టీ 8వ కాలనీ మండల అధ్యక్షుడు ఆకుల శశి కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు.దేశాభివృద్ధికి రహదారులు కీలకమని విశ్వసించి జాతీయ రహదారుల విస్తరణకు బాటలు వేసిన నాయకుడిగా వాజ్‌పేయి గుర్తింపు పొందారు. గిరిజనుల సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖ అవసరమని భావించిన ఆయన, అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా దేశ హితానికే ప్రాధాన్యం ఇచ్చారు. 1999లో దేశ ఆర్థిక ప్రగతికి కొత్త దిశ చూపుతూ 'స్వర్ణ చతుర్భుజి' పథకానికి శ్రీకారం చుట్టడం ఆయన దూరదృష్టికి నిదర్శనంగా నిలిచిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయ కులు మూకిరి రాజు, ఆకుల కుమార్ గౌడ్, మారే పల్లి శ్రీనివాస్, లింగం నాయక్, ఐలవేని అనిల్ కుమార్, పసుపుల సురేష్, శేఖర్, శ్యామ్, ముకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## భైంసాలో ఘనంగా వాజ్‌పాయి జయంతి



**జనోదయ,భైంసా,డిసెంబర్ 25:**

భైంసా పట్టణంలోని ఎస్ ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి 101వ జయంతి సందర్భంగా గురువారం బీజేపీ శ్రేణులు సుపరి పాలన దినోత్సవం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ పౌరుషాన్ని, పరాక్రమాన్ని పోరాట ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేసిన ధీరోదాత్తుడు, పోఖ్రాన్ అనుపరీక్షతో అగ్రదేశాల వెన్నులో వణుకు పుట్టించిన దురంధరుడు, సుపరిపాలనకు నిలువెత్తు రూపం, భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి అని ముధోల్ శాసనసభ్యులు రామారావు పటేల్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భైంసా పట్టణ బీజేపీ అధ్యక్షులు రాము, మల్లేష్, సాయినాథ్, భీంరావ్ పటేల్, ప్రవీణ్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా కేంద్ర మంత్రి రాందాస్ అథవాలే జన్మదిన వేడుకలు

**జనోదయ, మందమర్రి డిసెంబర్ 25:**

కేంద్రమంత్రి రిపబ్లిక్ ఆన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎ) జాతీయ అధ్యక్షులు రాందాస్ అథవాలే 66వ జన్మదిన వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. గురువారం పట్టణంలోని మార్కెట్ సెంటర్ లో ఆర్పిఐ (ఏ) నాయకులు కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆర్పిఐ (ఏ) జిల్లా అధ్యక్షులు ఎండి రహమత్ ఖాన్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పార్టీని ప్రజల ముందుకు తీసుకు వెళ్లి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమిస్తున్నామ న్నారు.ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు సరిగా అమలు కావడం లేదని విమర్శించారు. తక్షణమే ప్రభుత్వం 500 సిలిండర్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, వృద్ధాప్య, వికలాంగుల పెన్షన్లను తక్షణమే పెంచాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వ విధానాలను తీవ్రంగా ఎండగడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్పిఐ (ఎ) జిల్లా ఉపాధ్యక్షులు ధర్మ పురి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గరిగే వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఎండి యాకూబ్, సీనియర్ నాయకులు పులిపాక శ్రీనివాస్,మామిడిపల్లి ప్రకాష్లు పాల్గొన్నారు.



# మౌళిక వసతుల కల్పనకు పెద్దపీట

### కార్మిక మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

**జనోదయ, మందమర్రి డిసెంబర్ 25:**

అభివృద్ధిలో వెనుకబడిన చెన్నూర్ నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు మహారాష్ట్ర కార్మిక గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. పట్టణంలోని భగత్ సింగ్ నగర్ ఏరియాలో 12 లక్షలతో వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రోడ్డు నిర్మాణంతో పట్టణంలో రవాణా సౌకర్యం మెరుగుపడి, పట్టణ ప్రజలకు ఉపశమనం కలుగుతుందన్నారు. చెన్నూర్ నియోజకవర్గం నుండి తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించానని, ఇప్పటివరకు 70 శాతం అభివృద్ధి పనులు పూర్తి య్యాయని తెలిపారు. పట్టణ, గ్రామ ప్రాంతాల తేడా లేకుండా మౌళిక వసతుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. చెన్నూరు నియోజక వర్గంలోని చెన్నూర్, మందమర్రి, క్యాత నపల్లి, మున్సిపాలిటీల పరిధిలో పలు అభివృద్ధి పనుల కోసం 50 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు ఆయన వివ రించారు. మందమర్రి మున్సిపాలిటీ పరిధిలో రెండు శ్మశాన వాటికలు, అంబేద్కర్ భవన నిర్మాణంతో పాటు పలు కుల సంఘాల భవనాల నిర్మాణా నికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అభి వృద్ధిలో వెనుకబడిన చెన్నూర్ నియోజ కవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



### కమ్యూనిటీ భవన

## నిర్మాణానికి భూమి పూజ



**జనోదయ : జైపూర్**

మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలో కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి మంత్రి వివేక్ అంబేద్కర్ కమ్యూనిటీ భవన నిర్మాణానికి గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక కార్యక్రమాలతో పాటు దళిత కుటుంబాల శుభకార్యాలను నిర్వహించేందుకు కమ్యూనిటీ హాల్స్ ఉపయోగపడతాయని మంత్రి వివేక్ పేర్కొన్నారు. రూ 25 లక్షల వ్యయంతో భవన నిర్మాణాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఆరు నెలల కాలంలో నిర్వహించిన పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. స్థానిక ప్రజా ప్రతినిధులతోపాటు అంబేద్కర్ సంఘాల నాయకుల అభ్యర్థన మేరకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కట్టడం జరుగుతుందన్నారు. బాబు జగ్జీవన్ రాం భవనం కోసం టెండర్ పనులు పూర్తి చేసుకొని 25 లక్షల వ్యయంతో ఆమోదం అయినదని తెలిపి, త్వరలో నిర్మాణ పనులు మొదలు పెడతామన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన మొదటి సంవత్సరం గ్రామాల్లో రహదారులు, మౌలిక సదుపాయాలపై దృష్టి సారించామన్నారు. ప్రస్తుతం అవసరమైన మేరకు గ్రామాల్లో సంఘాల వారీగా భవన నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సోలార్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయడానికి సిద్ధం చేశామన్నారు. మండల కేంద్రంలోని ఐటీడీఏ నర్సరీని ప్రజల కోరిక మేరకు పునఃప్రారంభిస్తామన్నారు. దీని ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**జనోదయ, గోదావరిఖని, డిసెంబర్ 25:**

క్రిస్మస్ పండు గను పురస్కరించుకుని రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గురువారం గోదావరిఖని పట్టణం, ఎన్టిపిసి గౌతమి నగర్ ప్రాంతాల్లోని ప్రముఖ ప్రార్థనా మందిరాలను సందర్శించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోదావరిఖనిలోని జోయాన్ ప్రేయర్ హౌజ్, మరియు ఎన్టిపిసి గౌతమి నగర్‌లోని గ్లోరియస్ మినిస్ట్రీస్ చర్చిలకు విచ్చేసిన ఎమ్మెల్యే అక్కడ నిర్వహించిన క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాల్లో పాల్గొని, యేసుక్రీస్తు బోధించిన ప్రేమ, క్షమ, త్యాగం మరియు మానవత్వ విలువలు సమాజంలో మరింత విస్తరించాలని ప్రార్థించారు. ప్రార్థన అనంతరం మాట్లాడిన ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్....క్రిస్మస్ పండుగ ప్రపంచానికి శాంతి, సోదరభావం, ప్రేమ సందేశాన్ని అందించిందని పేర్కొన్నారు. యేసుక్రీస్తు జన్మదినం సందర్భంగా ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని, కష్టాలు, బాధలు దూరమై అందరికీ ఆనందం, ఆరోగ్యం, శాంతి, సౌభాగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా



ఆయన క్రైస్తవ సోదరులకు హృదయపూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, అన్ని మతాలు సమానమే అన్న భావనతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి వర్గం అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. మత సామరస్యాన్ని కాపాడుకుంటూ, సమాజంలో ఐక్యత, సహనం, పరస్పర గౌరవం పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు.రామగుండం నియోజకవర్గంలో అన్ని మతాల పండుగలను ప్రభుత్వం మరియు ప్రజాప్రతినిధులు కలిసి ఘనంగా నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారిందని, ఇది మన ప్రాంతంలోని సాంస్కృతిక వైవిధ్యానికి నిదర్శనమని ఎమ్మెల్యే తెలిపారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజానికి మరింత మేలు జరుగుతుందని, పేదలు, అనాథలు, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం నిజమైన పండుగ భావనని ఆయన పేర్కొన్నారు.చర్చిల ప్రతినిధులు, పాస్టర్లు ఎమ్మెల్యే పర్యటనపై హర్షం వ్యక్తం చేస్తూ, క్రిస్మస్ సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాప్రతినిధులు ఇలా అన్ని వర్గాల మధ్య స్నేహభావాన్ని పెంపొందించే కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, క్రైస్తవ సంఘాల పెద్దలు, చర్చి సభ్యులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ఇద్దరు మంత్రుల వేలకోట్ల అక్రమార్జన

## వారిపై కేంద్ర దర్యాప్తు సంస్థ నిఘా

- ఆ ఇద్దరు మంత్రులకు జైలు తప్పదు
- కేంద్ర మంత్రి బండి సంచలన ఆరోపణ



- కేసీఆర్ మీద రేవంత్ భాష సరైంది కాదు
- తెలంగాణాకు పట్టిన పెద్ద శని కేసీఆర్ కుటుంబమే
- కాబట్టే ప్రజలు ఫామ్‌హౌస్‌కు పరిమితం చేశారు

**రాష్ట్రంలో ఇద్దరు మంత్రులు వేల కోట్ల అక్రమ ఆస్తులు కూడబెట్టుకుంటున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. వారిపై ఇప్పటికే కేంద్ర దర్యాప్తు సంస్థల నిఘా ఉందన్నారు. ఎప్పటికైనా ఆ ఇద్దరు రాష్ట్రమంత్రులు జైలుకెళ్లడం ఖాయమని సంచలన కామెంట్స్ చేశారు. గురువారం మీడియా తో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై కేంద్ర ప్రభుత్వం వద్ద అధారాలు ఉన్నాయన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని కొంత మంది మంత్రులు వేల కోట్ల భూములను అమ్ముకుంటున్నారని.. దీన్ని ఎప్పటికైనా బయటపెడతామని హెచ్చరించారు. ఇద్దరు లేదా ముగ్గురు మంత్రులు జైలుకెళ్లడం ఖాయమని ఆయన చెప్పారు.**

**హైదరాబాద్, డిసెంబర్ 25:** రాష్ట్రంలో ఇద్దరు మంత్రులు వేల కోట్ల అక్రమ ఆస్తులు కూడబెట్టుకుంటున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. వారిపై ఇప్పటికే కేంద్ర దర్యాప్తు సంస్థల నిఘా ఉందన్నారు. ఎప్పటికైనా ఆ ఇద్దరు రాష్ట్రమంత్రులు జైలుకెళ్లడం ఖాయమని సంచలన కామెంట్స్ చేశారు.గురువారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై కేంద్ర ప్రభుత్వం వద్ద అధారాలు ఉన్నాయన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని కొంతమంది మంత్రులు వేల కోట్ల భూములను అమ్ముకుంటున్నారని.. దీన్ని ఎప్పటికైనా బయటపెడతామని హెచ్చరించారు. ఇద్దరు లేదా ముగ్గురు మంత్రులు జైలుకెళ్లడం ఖాయమని ఆయన చెప్పారు. కాళేశ్వరం స్కామ్ నుంచి తప్పించుకోవడానికే కేసీఆర్ కృష్ణా జలాల అంశాన్ని కొత్తగా తెరమీదకు తెచ్చారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం లాగే రేవంత్ రెడ్డి సర్కార్ కూడా పనిచేస్తోందని ఆయన ఆరోపించారు. అప్పుడు పథకాల అమలుపై ప్రజలు నిలదీస్తారని కేసీఆర్ కొత్త అంశాలను తెరపైకి తెచ్చేవారని.. ఇప్పుడు రేవంత్ సైతం అదే డ్రామా ఆడుతున్నారని కేంద్రమంత్రి విమర్శించారు. కేసీఆర్ మీద రేవంత్ రెడ్డి మాట్లాడిన భాష సరైంది కాదన్నారు. ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తులు మాట్లాడే ముందు జాగ్రతగా ఉండాలని.. అంతేకానీ ఇలా దిగజారి మాట్లాడితే ఆ పదవికి ఉన్న గౌరవం తగ్గుతుందని హితవు పలికారు. మాజీ సీఎం పై రేవంత్ రెడ్డి వాడిన భాషమీదే తెలంగాణలో ప్రస్తుతం తీవ్ర చర్చ జరుగుతోందన్నారు. నీటి వాటాల అంశంలో తప్పు చేసింది కేసీఆర్ అని అన్నారు.అప్పుడు రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం జరిగిందని.. నీటి పంపకాల అంశంలో అప్పట్లో తాను చేసిన వ్యాఖ్యలను ఓ ఐఏఎస్ అధికారి ట్వీట్ చేశారని గుర్తుచేశారు. కృష్ణా జలాల అంశంలో కేసీఆర్ తప్పుడు నిర్ణయాల వల్లే ఇందంతా జరిగిందని విమర్శించారు. అనేకసార్లు అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కేసీఆర్ తప్పించుకున్నారన్నారు. కేసీఆర్‌ను రేవంత్ తిట్టడం వెనక సింపతీ పెంచే కుట్ర దాగుందని.. కానీ ఇందుకోసం మరీ ఇంత జుగుప్సాకరమైన భాష అవసరం లేదన్నారు. తెలంగాణాకు పట్టిన పెద్ద శని కేసీఆర్ కుటుంబమని బండి ధ్వజమెత్తారు. కేసీఆర్ శని కాబట్టే ప్రజలు ఫామ్ హౌస్‌కు పరిమితం చేశారన్నారు. అక్రమార్జన చేస్తున్న ఆ ఇద్దరు మంత్రులు ఎవరు? బండి సంజయ్ వ్యాఖ్యల్లో నిజం ఉందా? కేవలం సంచలనం కోసమే అలా మాట్లాడారా? నిజంగా కేంద్ర నిఘా సంస్థలు నజర్ పెట్టాయా? అనే ఆసక్తికర చర్చకు బండి తెరతీశారు.

# తారతమ్యాలు లేకుండా ప్రతి పండుగను జరుపుకోవాలి

**మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**

**జనోదయ మంచిర్యాల జిల్లా ప్రతినిధి**

కుల, మత తారతమ్యాలు లేకుండా ప్రతి పండుగను ప్రజలందరూ కలిసి సంతోషంగా జరుపుకోవాలని జరుపుకోవాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. గురువారం క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో గల ఐ ఈ ఎం చర్చ్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనలకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రతి పండుగను ఎలాంటి తారతమ్యాలు లేకుండా ప్రజలందరూ సామరస్యతో సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు. మైనారిటీల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, క్రిస్మస్ పండుగ ప్రేమ, త్యాగానికి ప్రతీక అని, ప్రతి చర్చ్ కు పెయింటింగ్, విద్యుత్ దీపాలంకరణ కొరకు 30 వేల రూపాయల చొప్పున ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. అర్హులైన మైనారిటీ విద్యార్థులు విదేశీ విద్యను అభ్యసించేందుకు 20 లక్షల రూపాయలతో పాటు ఒక ప్రయాణం ఉచితంగా అందిస్తుందని, విద్యార్థులకు ఉపకార వేతనాలు, అడ్మిషన్ రుసుములు వంటి అనేక సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా మహిళలకు అందిస్తున్న కుట్టు మిషన్లను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. కుట్టు మిషన్ల కొరకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు జనవరి 1వ తేదీ నుండి కుట్టు మిషన్ల పంపిణీకి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ వంతుగా పేదలకు సహాయం చేయాలని, వారికి చేయూత అందించి అభివృద్ధిలోకి తీసుకురావాలని తెలి పారు. అనంతరం శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి/ షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరై 29 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ చెన్నూర్ నగర అభివృద్ధి కొరకు 18 కోట్ల రూపాయలు మంజూరు చేసి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. టి ఎమ్ ఐ డి సి నుండి అభివృద్ధి కొరకు 100 కోట్ల రూపాయలు మంజూరు చేసే అవకాశం ఉందని, చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. జైపూర్, భీమారం మండలాలలో అంబేద్కర్ భవన్, 25 లక్షల రూపాయలతో జగ్జీవన్ రామ్ భవన్, 25 లక్షల రూపాయలతో షెడ్యూల్డ్ తెగల కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో ఇసుక మాఫియాను అరికట్టడం జరిగిందని, అధికారులు ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు సహకరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిరుపేదల కోసం ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన పేదలకు ఇండ్లు నిర్మించేందుకు కాంట్రాక్ట్ ఇచ్చేందుకు ఆలోచన చేస్తున్నామని తెలిపారు. సాండ్ బజార్ ద్వారా 2 వేల రూపాయలకు ఇసుకను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించడంతో పాటు మధ్యాహ్న భోజనంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు మండల కేంద్రం లో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం జరిగిందని, సామాజిక ఆరోగ్య కేంద్రం, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వచ్చే వేసవి కాలంలో చెన్నూరు నియోజకవర్గంలో నీటి సమస్య లేకుండా నిరంతరం త్రాగునీటిని అందించేందుకు ముందస్తు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇప్పటి వరకు 6 వేల ఇండ్లు బేస్మెంట్, 2 వేల 300 ఇండ్లు రూఫ్ లెవెల్ వరకు పూర్తయ్యాయని, స్లాబ్ లెవెల్ వరకు పూర్తి చేసిన లబ్ధిదారుల ఖాతాలో 4 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. 11 ఇండ్లు పూర్తి చేయబడి లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, ఇండ్లు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. భూమి కలిగి ఉండి అర్హత కలిగిన వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజా అవసరాలు తీర్చేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా ముద్దం నగేష్

### సర్పంచుల ఫోరం కార్యవర్గాన్ని అభినందించిన ఎమ్మెల్యే మేడిపల్లి

**జనోదయ:గంగాధర :** గంగాధర మండల స ర్పంచుల ఫోరం నూతన కార్యవర్గాన్ని గురు వారం మండలంలోని మధురానగర్‌లో ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. ఫోరం అధ్యక్షునిగా ఉ ప్పరమల్యాల సర్పంచ్ ముద్దు నగేష్, ఉపాధ్య క్షులుగా మధురానగర్, కాసారం, కొండాయ పల్లి సర్పంచులు వేముల భాస్కర్, వేముల జ్యోతి దామోదర్, మల్యాల వినయ్ సాగర్, ప్రధాన కార్యదర్శిగా కొండన్నపల్లి సర్పంచ్ రేండ్ల శ్రీనివాస్, కోశాధికారిగా బూరుగుపల్లి సర్పంచ్ దూలం కళ్యాణ్ కుమార్, కార్యద ర్శులుగా లక్ష్మీదేవిపల్లి, కురిక్యాల, ర్యాలపల్లి, నారాయణపూర్ సర్పంచులు బాసవేణి శ్రీని వాస్, కదారి రేణుక కనకయ్య, బీ కొండ బాబలక్ష్మీ మధు, లీగల్ సెల్ అడ్వైజర్స్ గా చర్లపల్లి (ఆర్ ), నాగిరెడ్డిపూర్ సర్పంచులు ఎల్లెకు కనకయ్య, గురుకొండ యశోద బా బు, గౌరవ అధ్యక్షులుగా తాడిజెర్రీ, ఇస్లాం పూర్, సర్వారెడ్డిపల్లి సర్పంచులు రామిడి రాజిరెడ్డి, బూరాజు ప్రభాకర్ రెడ్డి, కరబూజ తిరుపతి గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. సర్పం చుల ఫోరం నూతన కార్య వర్గాన్ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అభినం దించారు. సర్పం చులు ప్రజల మధ్యలో ఉంటూ వారి సమ స్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచిం చారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు సర్పం చుల ఫోరం సభ్యులు కృత జ్ఞతలు తెలిపారు.



# సీఎం భాషా వ్యవహారం మార్చుకోవాలి

### సీఎంగా రేవంత్ రెడ్డికి మూడేండ్లే టైం
### అరుపులు మాని హామీలు అమలు చేయాలి
### ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి



**జనోదయ, హనుమకొండ, డిసెంబర్ 25:** సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతున్న భాషతో ప్రజలు అసహ్యించుకుంటున్నారని, రాజకీయంలో ఇలాంటి దిగజారుడు మాటలు ఇప్పటివరకు ఎవరు మాట్లాడలేదని, సీఎం రేవంత్ రెడ్డి భాషా వ్యవహారం మార్చుకోవాల ని ఎమ్మెల్సీ, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరి కొండ మధుసూదనాచారి హితవు పలికా రు. గురువారం హనుమకొండలోని బిఆర్ఎస్ పా ర్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేక రు ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేను రాజకీయాల్లో ఉన్నంతకాలం కెసిఆర్‌ను రాని వ్వను అని అంటున్న మీరు... ముందుగా రా జకీయాల్లో,అధికారంలో ఉండేది ఇంకా మూ డేండ్లే అన్న సత్యాన్ని గుర్తుంచుకో వాలని హె చ్చరించారు. రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించింది ఏమీ లేదని స్పష్టం చేశారు. హా మీల అమలులో ప్రభుత్వం విఫల మైందని ఆరోపించారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి అద్దె మైకుల అరుపులు మాని, బాధ్యతాయు తంగా వ్యవహరించాలని సూచించారు. సమా వేశంలో సాంబారి సమ్మరావు, చింతల సదా నందం, జోరిక రమేష్, పులి రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ-సేవ-ఐక్యతకు ప్రతీకగా క్రిస్మస్ వేడుకలు

### సిఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న కాంగ్రెస్ ఇంచార్జ్ పూజల హరికృష్ణ



**జనోదయ, ప్రతినిధి, సిద్దిపేట డిసెంబర్25:** యేసు క్రీస్తు బోధనలు సమాజానికి దారి చూ పే దీపమని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ అన్నారు. సిద్దిపేట పట్టణంలోని.సి ఎస్ ఐ చర్చిలో ఘ నంగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, క్రైస్తవ సోదర సోదరీమణులకు ప్రభుత్వ ప రంగా అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఏ సమస్య ఎదురైనా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని భరోసా ఇచ్చా రు.యేసు క్రీస్తు బోధించిన ప్రేమ, క్షమ, సేవ భావనలు ప్రతి ఒక్కరి జీవితంలో ఆచరణ లోకి వస్తే సమాజం శాంతి మార్గంలో నడు స్తుందని అన్నారు. ప్రజల మధ్య ఐక్యత, సౌ భ్రాతృత్వం పెంపొందాలంటే సేవా దృక్పథం అత్యంత అవసరమని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ, ప్రతి వర్గానికి న్యాయం చేసే పాలన అందిస్తోందని స్పష్టం చేశారు. క్రిస్మస్ పండు గ అన్ని వర్గాల ప్రజలను ఒక్కటిగా చేసే మ హత్తర పండుగ అని, ఇలాంటి వేడుకలు సా మాజిక ఐక్యతను మరింత బలోపేతం చేస్తా యని తెలిపారు.ఈ కార్యక్రమంలో చర్చి పెద్ద లు, క్రైస్తవ సోదర సోదరీమణులు, కాం గ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మల యాద గిరి, దాస అంజన్న, పూజల గోపికృష్ణ, బిక్ష పతి, రాజ బహదూర్ రెడ్డి, కొత్త మహిపా ల్ రెడ్డి, ఎర్ర మహేందర్, టీఎంపీస్ జిల్లా అధ్య క్షులు చెంది శ్రీనివాస్ ముదిరాజ్, కేమ్మ సా రం రాజేష్ ఖన్నా, మేరుగు రాజు, ఏరాబో లు రాజిరెడ్డి, వెంకటేశ్వర ఆలయ కమిటీ స భ్యురాలు ఉప్పెరెట్ల సంతోష, ఎన్ఎస్ యూఐ అధ్యక్షుడు అజమాత్, జనార్దన్ రెడ్డి, చోట అజమాత్, ప్రవీణ్ మల్లేశం, రాజిరెడ్డి, కీర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



### అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి



**జనోదయ, మందమర్రి డిసెంబర్ 25:** పట్టణంలోని సింగరేణి హై స్కూల్ ఎదురు గా గల అంబేద్కర్ విగ్రహం స్థానంలో అం బేద్కర్ నూతన కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని కోరుతూ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామికి వినతి పత్రం అందజేశారు. గురువారం పట్టణ పర్యటనకు వచ్చిన మంత్రికి ఈ మేరకు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మొయ్య రాంబాబు వినతిపత్రం అందజేశా రు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడు తూ వచ్చే అంబేద్కర్ జయంతి నాటికి ప ట్టణంలో అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏ ర్పాటు చేయాలని కోరారు. అంతేకాకుండా పట్టణంలోని సిఎస్ఐ చర్చి సమీపంలో అం బేద్కర్ భవన నిర్మాణం చేపట్టాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి వివేక్ పట్టణంలో అంబేద్కర్ భవన నిర్మాణా నికి, అంబేద్కర్ కాంస్య విగ్రహానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## సీఎంవో నుంచి జయేశ్‌రంజన్ అవుట్

**హైదరాబాద్, డిసెంబర్ 25 :** రాష్ట్రంలో మరో మారు ఐఏఎస్ అధికారులు భారీగా బదిలీ అయ్యారు. ఈ మేరకు గురువారం రాత్రి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. తాజా బదిలీ ల్లో సీనియర్ ఐఏఎస్ అధికారి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న జయేశ్ రంజన్‌ను సీఎంవో నుంచి ఉద్వాసన పలికారు. మెట్రోపాలిటన్ ఏరియా స్పెషల్ చీఫ్‌సెక్రటరీగా జయేశ్ రం జన్‌ను నియమిం చారు. ఆయన పర్యాటక శాఖ స్పెషల్ సీ ఎస్‌గా కూడా కొనసాగనున్నారు. కొం త కాలంగా సీఎంవోలో ప్రత్యేక ప్రధాన కార్య దర్శిగా బా ధ్యతలు నిర్వహిస్తున్న జయేశ్ రం జన్.. తన పరిధి దాటి పరిశ్రమల శాఖ వ్యవహా రాల్లో నిత్యం తలదూర్చుతుండం, అక్కడి అధికా రు లపై కర్రపెత్తనానికి ప్రయ త్నించడం పలు మార్లు వివాదాస్పదమైంది. సిరిసిల్ల కలెక్టర్‌గా ఉన్న ఎం హరి తను టీజీపీఎస్సీ కార్యదర్శిగా బదిలీ చేశారు. అక్కడే అదనపు కలెక్టర్‌గా విధు ల్లో ఉన్న గరిమా అగర్వాల్‌కు సిరిసిల్ల కలెక్టర్‌గా పూర్తి బాధ్యతలు అప్పగించారు. భవేశ్‌మిశ్రా ను ఇండస్ట్రీ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ సెల్ అడి షనల్ సీఈవోగా ప్రభుత్వం నియ మించింది. మూసీ రివర్ డెవలప్‌మెంట్ కా ర్పొరే షన్ ఎండీగా ఈవీ నరసింహారెడ్డి నియ మితులయ్యారు.అలాగే నిర్మలా కాంతి వెస్లీని హ్యూమన్‌రైట్స్ కమిషన్ సెక్రటరీగా, హను మంతు నాయక్‌ను ఎస్సీ కోఆ పరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు వీసీ అం డ్ ఎండీగా నియమించారు. భువనగిరి అదనపు కలెక్టర్ జీ వీరారెడ్డిని టీజీఐబీసీ ఎగ్జిక్యూటివ్ డైరె క్టర్‌గా, వికారాబాద్ అదనపు కలెక్టర్ జీ లింగ్యా నాయక్‌ను స్టేట్ ఎలక్షన్ కమిషన్ సెక్రటరీగా నియమించారు. హైదరాబాద్ అదనపు కలెక్టర్ (లోకల్‌బాడీ)గా జీ జితేం దర్‌రెడ్డిని, ఆ స్థానంలో ఉన్న కదివరన్‌ను అడిషన్ కలెక్టర్ (రెవెన్యూ)గా బదిలీ చేశారు. అలాగే మైనారిటీ ఫైనాన్స్ కార్పొ రేషన్ ఎం డీగా బీ షఫీఉల్లా(ఐఎఫ్ఎస్)కు బాధ్య తలు అప్పగించారు.

**ఇటీవల కాలంలో** దేశవ్యాప్తంగా బెట్టింగ్ అంశం మరోసారి చర్చకు వచ్చింది. క్రీడలు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫా ర్ములు, సోషల్ మీడియా ప్రచారా లతో బెట్టింగ్ ఒక సాధారణ వినో దంలా కనిపిస్తున్నా, దాని వెనుక దాగి ఉన్న మానసిక, ఆర్థిక ప్రమా దాలు నిపుణులను ఆందోళనకు గురిచేస్తు న్నాయి. "బెట్టింగ్ మాయా జాలం" అని పలువురు దీనిని అభి వర్ణిస్తున్నారు.

# బెట్టింగ్ మాయాజాలం




## ఆశల వెనుక దాగిన ప్రమాదాలు

**జనోదయ, జగిత్యాల ప్రతినిధి**

ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా బెట్టింగ్ అంశం మరోసారి చర్చకు వచ్చింది. క్రీడలు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫా ర్ములు, సోషల్ మీడియా ప్రచారా లతో బెట్టింగ్ ఒక సాధారణ వినో దంలా కనిపిస్తున్నా, దాని వెనుక దాగి ఉన్న మానసిక, ఆర్థిక ప్రమా దాలు నిపుణులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. "బెట్టింగ్ మాయా జాలం" అని పలువురు దీనిని అభి వర్ణిస్తున్నారు. ఎందుకంటే ఇది ఆశ ను చూపించి, ప్రమాదాన్ని దాచిపె డుతుందనే విమర్శలు వినిపిస్తున్నా యి.

**ఆశతో మొదలయ్యే ప్రయాణం**

బెట్టింగ్ వైపు ఆకర్షితులయ్యే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోం ది. మొదట చిన్న మొత్తాలతో, సర దాగా మొదలయ్యే ఈ ప్రక్రియ క్ర మంగా పెద్ద ప్రమాదంగా మారు తుందని నిపుణులు చెబుతున్నారు. "ఈసారి గెలిస్తే పరిస్థితి మారిపో తుంది" అనే ఆశే చాలా మందిని ఈ వైపు నడిపిస్తోంది. అయితే, గెలుపు అవకాశాలు చాలా తక్కు వగా ఉండటం, నష్టాల శాతం ఎక్కువగా ఉండటం ప్రధాన సమ స్యగా మారుతోంది.

**పెద్ద గెలుపుల ప్రచారం, నష్టాల మౌనం**

బెట్టింగ్‌కు సంబంధించిన ప్రచారా ల్లో ఎక్కువగా పెద్ద గెలుపుల కథలే ముందుకు వస్తున్నాయి. ఎవరో ఒక రు ఒక్కసారిగా భారీ మొత్తం గెలి చారని చెప్పే కథనాలు సోషల్ మీ డియాలో వైరల్ అవుతున్నాయి. కా నీ, అదే సమయంలో నష్టపోయిన వేలాది మందికి సంబంధించిన కథ లు బయటకు రావడం లేదు. ఇది పూర్తిగా దృష్టి మళ్లింపు వ్యూహమని మానసిక నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. "గెలుపు ఒక మిన హాయింపు మాత్రమే, నష్టం సాధార ణం" అనే నిజం చాలామందికి ఆలస్యంగా అర్థమవుతోందని వారు చెబుతున్నారు.

**నియంత్రణ ఉందనే భ్రమ**

బెట్టింగ్‌లో పాల్గొనే వారు తమ నిర్ణ యాల వల్లే ఫలితం వస్తుందనే భా వనలో ఉంటారని నిపుణులు అం టున్నారు. గణాంకాలు, జట్ల బలం, గత ఫలితాలు వంటి అంశాలను ఆధారంగా చేసుకుని తాము సరైన నిర్ణయం తీసుకుంటున్నామని అను కుంటారు. కానీ వాస్తవానికి, చాలా సందర్భాల్లో ఫలితం పూర్తిగా అదృ ష్టంపై ఆధారపడినదే. ఈ "నియం త్రణ ఉందనే భ్రమ"నే బెట్టింగ్ మా యాజాలంలోని ప్రధాన అంశంగా పేర్కొంటున్నారు.

**నష్టం తర్వాత మరింత లోతు**

ఆర్థిక నిపుణుల ప్రకారం, మొదట నష్టం వచ్చినప్పుడు చాలామంది దాన్ని అంగీకరించలేరు. "తర్వాత గెలిచి తిరిగి తెచ్చుకుంటాను" అనే ఆలోచనతో మరింత లోతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉంది. దీనివల్ల నష్టం పె రిగే అవకాశమే ఎక్కువ. ఈ దశలో వ్యక్తి భావోద్వేగ నిర్ణయాలు తీసు కుంటాడని, అవి ఆర్థికంగా తీవ్ర ప్రభావం చూపుతాయని హెచ్చరి స్తున్నారు.

**సామాజిక ప్రభావాలు**

బెట్టింగ్ ప్రభావం వ్యక్తిగత స్థాయి లోనే కాకుండా, కుటుంబాలు మరి యు సమాజంపైనా పడుతోంది. నష్టం వచ్చినప్పుడు దాన్ని కుటుంబ సభ్యుల నుంచి దాచిపెట్టే ప్రయ త్నం జరుగుతుందని సామాజిక శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇది నమ్మకాన్ని దెబ్బతీయడమే కాకుం డా, మానసిక ఒత్తిడిని కూడా పెం చుతుంది. కొంతమంది సందర్భాల్లో ఇది కుటుంబ కలహాలకు దారి తీ స్తున్నట్లు నివేదికలు సూచిస్తు న్నాయి.

**యువతపై ప్రత్యేక ప్రభావం**

యువత బెట్టింగ్ వైపు ఎక్కువగా ఆకర్షితులవుతున్నారని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్మార్ట్ ఫోన్‌లు, ఆన్‌లైన్ యాప్‌లు సుల భంగా అందుబాటులో ఉండటంతో, బెట్టింగ్ ఒక ఆటలా అనిపిస్తోందని చెబుతున్నారు. అయితే, దీని వల్ల చదువు, కెరీర్ లక్ష్యాలపై దృష్టి తగ్గే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నా రు. యువతకు సరైన అవగాహన కల్పించడం అత్యవసరమని విద్యా వేత్తలు సూచిస్తున్నారు.

**అవగాహనే పరిష్కారం**

బెట్టింగ్ మాయాజాలాన్ని ఎదుర్కో వాలంటే అవగాహనే ప్రధాన ఆ యుధమని నిపుణులు ఏకగ్రీవం గా చెబుతున్నారు. బెట్టింగ్ అనేది దీర్ఘ కాలంలో లాభం ఇవ్వని వ్యవస్థ అనే విషయాన్ని స్పష్టంగా తెలియ జేయాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు. ప్రకటనల్లో కనిపించే ఆకర్షణీయమైన చిత్రాల వెనుక ఉన్న వాస్తవాన్ని కూడా ప్రజ లకు తెలియజేయాలని సూచి స్తున్నారు.

**ప్రభుత్వ, సంస్థల పాత్ర**

ఈ అంశంపై ప్రభుత్వ స్థాయిలో నూ, సామాజిక సంస్థల స్థాయిలో నూ చర్యలు అవసరమని పలువురు సూచిస్తున్నారు. ముఖ్యంగా యువ తను లక్ష్యంగా చేసుకుని అవగా హన కార్యక్రమాలు నిర్వహించా ల్సిన అవసరం ఉందని చెబుతు న్నారు. అలాగే, బాధ్యతాయుత సమాచార ప్రచారం కూడా కీలక మని అభిప్రాయపడుతున్నారు. మొత్తంగా చూస్తే, బెట్టింగ్ మాయా జాలం ఆశలను చూపించి ప్రమా దాలను దాచిపెట్టే వ్యవస్థగా నిపుణు లు పేర్కొంటున్నారు. ఇది మొదట సరదాగా కనిపించినా, తర్వాత తీవ్రమైన సమస్యలకు దారి తీసే అవకాశముందని హెచ్చరిస్తు న్నారు. గెలుపు వెలుగులో నష్టం నీడలో మిగిలిపోతుందని గుర్తించి, ప్రజలు జాగ్రత్తగా వ్యవహరించా ల్సిన అవసరం ఉంది.

# ప్రభాకర్‌రావు ఏం చెప్పారు?

### ఫోన్ ట్యాపింగ్ కేసులో ఉత్కంఠ

### ముగిసిన ప్రభాకర్ రావు విచారణ



**హైదరాబాద్, డిసెంబర్ 25:** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితులందరినీ సిట్ అధికారులు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. ప్రణీత్‌రావు, భుజంగరావు, రాధాకిషన్‌రావు, తిరుపతన్నలను పిలిపిన సిట్.. వారి ని విచారించారు. గురువారంతో ఎస్‌ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు విచారణ ముగియనుండటంతో అందిరి తో కలిపి దర్యాప్తు చేస్తోంది సిట్. ప్రభాకర్ రావు 14 రోజుల విచారణ ముగియనుండగా.. నేడు 10 గంట లకు పోలీస్ కస్టడీ నుంచి విడుదల కానున్నారు. అయి తే.. 14 రోజుల కస్టడీలో ప్రభాకర్‌రావు ఏం చెప్పారనే దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ కేసుకు సంబం ధించి అనేక ప్రశ్నలకు ఎస్‌ఐబీ మాజీ చీఫ్ సమాధా నం చెప్పనట్లు తెలుస్తోంది. అంతేకాకుండా ఈ కేసుకు సంబంధించి పెన్ డ్రైవ్‌ను సిట్ అధికారులు కీలక ఆ ధారంగా భావించారు. ప్రభాకర్ రావు ఎస్ఐబీ చీఫ్‌గా పని చేసిన కాలంలో పెన్ డ్రైవ్‌లో ట్యాపింగ్ వివరాలు స్టోర్ చేసినట్లు సిట్ గుర్తించింది. ఈ పెన్ డ్రైవ్ డేటా ను ప్రభాకర్ రావు ముందు పెట్టి మరీ విచారించింది సిట్. అయితే 6 వేల ఫోన్ నెంబర్లు ఉన్నప్పటికీ పెన్ డ్రైవ్‌పై ప్రభాకర్ రావు ఎలాంటి జవాబు ఇవ్వనట్లు సమాచారం.

# జీహెచ్‌ఎంసీలో ఆరు కొత్త జోన్లు




**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ డీలిమిటేషన్‌కు సంబంధించి తుది నోటిఫికేషన్ విడుదలైంది. డివిజన్ల సంఖ్యను 300లకు పెంచుతూ.. ప్రస్తుతమున్న ఆరు జోన్లను 12కు, ఇదివరకున్న 30 సర్కిళ్లను 60కి పెంచుతూ నోటిఫికేషన్ వెలువరించింది.**

### సర్కిళ్లు, డివిజన్ల సంఖ్య భారీగా పెంపు

**హైదరాబాద్:** హైదరాబాద్ మహానగర పాలక సంస్థ డీలిమిటేషన్‌కు సంబంధించి తుది నోటిఫికేషన్ విడుదలైంది. డివిజన్ల సంఖ్యను 300లకు పెంచుతూ.. ప్రస్తుతమున్న ఆరు జోన్లను 12కు, ఇదివరకున్న 30 సర్కిళ్లను 60కి పెంచుతూ నోటిఫికేషన్ వెలువరించింది. సర్కిల్ కార్యాలయ్యాలో కొత్త జోన్లు ఏర్పడు తాయని జీహెచ్ఎంసీ తెలిపింది. డివిజన్ల డీలిమిటేషన్‌కు సం బంధించి ఈనెల 9న ప్రాథమికి నోటిఫికేషన్ ఇచ్చారు. దాంతో.. 6 వేలకు పైగా అభ్యంతరాలు వచ్చాయి. వీటిలో సహేతుకమైన అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుంది జీహెచ్ఎంసీ. వీటిని పరిశీ లించి.. గురువారం డీలిమిటేషన్‌కు సంబంధించి తుది నోటిఫికేషన్. దీని ప్రకారం కొత్తగా శం షాబాద్, గోల్కొండ, మల్కాజిగిరి, ఉప్పల్, కుత్బుల్లా పూర్, రాజేంద్రనగర్ జోన్లుగా ఏర్పడనున్నాయి.

# జర్నలిస్టుల మధ్య విభజన తగదు

### జీవో నంబర్ 252ను మార్చాల్సిందే

### జీవోతో 10వేల మందికి అన్యాయం

### పోరాటానికి జర్నలిస్టు సంఘాలు సిద్ధం

**జర్నలిస్టుల** ఆశలపై నీళ్లు చల్లేలా, ఒక్క జీవోతో 10 వేల మంది అక్రిడిటేషన్లకు కోత విధించేలా తీసుకువచ్చిన జీవో నంబర్ 252ను తక్షణమే సవరించాలని జర్నలిస్ట్ సంఘాలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నాయి. ప్రభుత్వం నూతన అక్రిడిటేషన్ల జారీ కోసం ఇచ్చిన జీవో నంబర్ 252లోని నిబంధనలతో జర్నలిస్టు సమాజానికి తీరని నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రెండేండ్లుగా కొత్త అక్రిడిటేషన్లు మంజూరు చేయకుండా, ఇప్పుడు అడ్డగోలుగా ఉత్తర్వులు ఇవ్వడం దారుణమని జర్నలిస్టు సంఘాలు మండిపడుతున్నాయి.. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండే జర్నలిస్టుల మధ్య విభజన చేసి, విభేధాలకు తావిచ్చేలా నిబంధనలను జీవోలో పొందుపరిచింది. జర్నలిజానికి రెండు కళ్లలాంటి డెస్క్, ఫీల్డ్ జర్నలిస్టులుగా విభజన చేయడం సరికాదనే అభిప్రాయం జర్నలిస్టు వర్గాల్లో వ్యక్తమవుతోంది. డెస్క్ జర్నలిస్టులను వేరు చేయడానికి మీడియా కార్డుల ప్రతిపాదనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. జర్నలిస్టుల ప్రాథమిక హక్కులను కాలరాస్తున్న ఈ జీవోను తక్షణమే సవరించాలనే డిమాండ్ పెరుగుతోంది. ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 252ను వెంటనే రద్దుచేసి అన్ని జర్నలిస్టు సంఘాలను సంప్రదించాలని జర్నలిస్టు సంఘాలన్ని ఐక్యఉద్యమానికి సిద్ధమవుతున్నాయి. వాస్తవానికి ఈ వివాదాస్పద జీవో 252 తీసుకురావడం వెనక ఎవరున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులను పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత జర్నలిస్టుల బతుకులు బాగుపడతాయని అంతా ఆశించారు. అయితే ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయినా ఇంతవరకూ జర్నలిస్టులకు రేవంత్ సర్కార్ చేసింది ఏమీ లేదనే అభిప్రాయం జర్నలిస్టు వర్గాల్లో ఉంది. ఒక్క మీడియా అకాడమీ ఛైర్మెన్‌గా శ్రీనివాస్ రెడ్డిని నియమించి చేతులు దులుపుకున్నది. అసలు మీడియా అకాడమీ ఛైర్మెన్‌గా శ్రీనివాస్ రెడ్డిని నియమించినప్పుడే పాత్రికేయులకు ఒరిగేదేమీ ఉండదనే విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ విమర్శలను నిజం చేస్తూ ఇప్పటివరకూ ఆ పదవిలో ఉండి ఆయన జర్నలిస్టులకు చేసిన మేలు ఏంటో అర్థంకాదు. అసలు ఈ జీవో 252 తీసుకరావడంలో ఉన్న జర్నలిస్టు పెద్దలు ఎవరనేది తేలాల్సి ఉంది. ప్రభుత్వం ఎవరినైనా సంప్రదించిందా? లేక గతంలో వేసిన అధ్యయన కమిటీ సిఫార్సుల మేరకు ఈ జీవోని తీసుకొచ్చారా? అనేది ప్రభుత్వం నుంచి స్పష్టత రాలేదు. అదేవిధంగా కొత్తగా డిజిటల్ మీడియాను గుర్తించడం అనేది అభిందించదగ్గ పరిణామమే అయినా ఈ గుర్తింపులో కూడా మళ్లీ కార్పోరేట్ మీడియాలకు కొమ్ము కాసే విధానమే ఉంది. చిన్న, మధ్య, ఇండిపెండెంట్ జర్నలిస్టులకు న్యాయం చేసే విధానమే కానరావడం లేదు. పత్రికలు, మీడియాలు అంటే కేవలం కొన్ని కార్పోరేట్ మీడియాలు, పార్టీ మీడియాలే అన్నట్లు నాటి బీఆర్ఎస్ సర్కార్ నేటి కాంగ్రెస్ సర్కార్ వ్యవహరించడం దారుణం. అసలు తెలంగాణ ఏర్పాటులో ముఖ్యభూమిక పోషించింది చిన్న, మధ్య, ఇండిపెండెంట్ జర్నలిస్టులే. తీరా తెలంగాణ ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ సర్కార్ పదేండ్లు ప్రశ్నించిన పాత్రికేయులను కేసులతో ఇరుకున పెట్టడమే కాక చిన్న మీడియాలకు చేసింది శూన్యమే. ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం కూడా ఇదే తరహాపోకడలో ఉండటం గమనించాల్సిన అంశం. గత ప్రభుత్వ హయాంలో ఓ జర్నలిస్టు సంఘం హవా నడిచింది. ఇప్పుడు మరో జర్నలిస్టు సంఘం పెత్తనం నడుస్తోంది. అయితే ఈ రెండు సంఘాలు ఇప్పుడు బయటకి వచ్చి ప్రభుత్వాల మీద నిందలు వేస్తూ తాము ఏదో జర్నలి స్టు వర్గాలకు మేలు చేసినట్లుగా నటిస్తున్నా యి. వాస్తవానికి మీడియాలు, సంఘాలు అనే వివక్షత లేకుండా చిన్నపెద్ద అనే తారతమ్యం లేకుండా ప్రజల కోసం పనిచేసే వర్కింగ్ జర్నలిస్టులందరికీ మేలు చేయడమే ప్రభుత్వ విధానంగా ఉండాలే తప్ప ఏదో ఒక సంఘ మో లేక ఏదో ఒక సిండికేట్ పాత్రికేయ మీడియా ప్రతినిధుల ప్రభావంలో పడి సమ స్యలను




ప్రభుత్వాలు కోరి తెచ్చుకుంటూ యా వత్ పాత్రికేయ ప్రపంచానికి తీరని ద్రోహం చేస్తున్నాయి. వివిధ వర్గాలను ఓటు బ్యాంకుగా చూస్తూ వేల కోట్ల రూపాయలను వివిధ కానుకల రూపంలో దుబారా చేస్తున్న ప్రభుత్వాలు సమాజంలో అత్యంత ముఖ్యభూమిక పోషించే జర్నలిస్టుల విషయంలో చేయి విదల్చడానికి మనస్సు రావడం లేదు. పైగా ఉన్నవాటిలో కోతలు పెట్టే దిశగా అడుగులు వేస్తుండటం దారుణం. అసలు ఓ పత్రిక పాఠకులకు చేరాలంటే వార్తలు సేకరించే విలేకరి నుంచి దాన్ని పాఠకులకు చేరవేసే పేపర్ బాయ్ వరకు కాలంతో పరిగెత్తి శ్రమించాల్సిందే. విలేకర్లు, డెస్క్ జర్నలిస్టులు, మిషన్ సిబ్బంది, రవాణా సిబ్బంది, పేపర్ బాయ్‌లు ఇలా ఎందరో కష్టపడితే ఓ పత్రిక పాఠకులకు చేరుతుంది. ఇలా చేరడంలో ఆయా వర్గాలు తమ నైపుణ్యాన్ని కాలంతో పరిగెత్తుతూ వేతనాలు అందినా, అందకున్నా కష్టపడుతూ తమ వృత్తి ప్రెస్ అని గర్వంగా చెప్పుకుంటారు. తాము ప్రజలకు సేవ చేస్తున్నామనే తృప్తితో వారు ఈ రంగంలో అనేక కష్టనష్టాలను ఓర్చుకుంటూ బతుకులీడుస్తున్నారు. ఉన్నది ఉన్నట్లుగా చెప్పాలంటే వార్తలు సేకరించే విలేకరి నుంచి పత్రికలను పాఠకులకు చేరవేసే పేపర్‌బాయ్‌లు కూడా జర్నలిస్టులే. ఈ రంగంలో పనిచేసే ప్రతీ ఒక్కరికి అన్ని సంక్షేమ పథకాలు, రాయితీలు, ఫలాలు అందాల్సిందే. డెస్క్ జర్నలిస్టులని, ఫీల్డ్ జర్నలిస్టులని వేరు చేస్తూ జర్నలిస్టు సమాజాన్ని చిన్నది చేసే ప్రక్రియ సరికాదు. ఇప్పటికైనా ప్రభుత్వం జర్నలిస్టు వర్గాలకి ఎలాంటి వివక్షత లేకుండా తాబేదారు పాత్రికేయ సంఘాల ప్రభావంలో పడకుండా అన్నివర్గాల పాత్రికేయులకు చేయగలినంత మేలు చేసే దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉంది. సమాజంలో అత్యంత ప్రభావశీలురైన జర్నలిస్టు వర్గాల నుంచి అనవసరం వివా దాలు, వ్యతిరేకతను కొనితెచ్చుకోడం రేవంత్ సర్కార్‌కి మంచిపరిణామం కాదు. ఇప్పటికైనా మీడియాలంటే కేవలం కొన్ని కార్పోరేట్ మీడియాలే కాదని, జర్నలిస్టులంటే కొందరు భజన సిండికేట్ పత్రికల పాత్రికేయులే కాదని తెల్సుకోవాల్సిన అవసరం ఉంది. నిజం కోసం..జనం కోసం పనిచేసే ప్రతీ వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని జీవోలు తయారు చేయాలే తప్ప ఎవరో తాబేదారు జర్నలిస్టు పెద్దల ప్రభావంలో జీవోలు తయారు చేస్తే తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోవాల్సిన పరిస్థితి దాపురిస్తుంది. ఇప్పుడు జీవో 252 విషయం కూడా అంతే.

...........................

**మానసాని కృష్ణారెడ్డి**

**9618616110**

**8074124190**

........................................

## భక్తి శ్రద్ధలతో క్రిస్మస్ ప్రార్థనలు

**జనోదయ : చిగురుమామిడి:** గురువారం క్రిస్మస్ ఆరాధన ఏసు క్రీస్తు జనన పర్వదినాన్ని పురస్కరించుకొని మం డలంలోని వివిధ గ్రామాల్లో క్రైస్తవ సోదర సోదరీమ ణులు ప్రార్థనలు, ఆధ్యాత్మిక క్రైస్తవ గీతాలు ఆలపించి భక్తి శ్రద్ధలతో క్రిస్మస్ ఆరాధన నిర్వహించుకున్నా రు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో క్రైస్తవ సోదర సోదరీమణులకు వివిధ రాజకీయ పార్టీ ల నాయకులు, నూతన సర్పంచులు పాలక వర్గాల స భ్యులు క్రిస్మస్ ఆరాధన వేడుకల్లో పాల్గొని శుభాకాం క్షలు తెలిపారు. నవాబుపేట బిలీవర్స్ ఈస్టన్ చర్చ్ లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో నూతన పాలక వర్గం గ్రామ సర్పంచ్ దంపతులు గుళ్ళ రజిత రాజు, ఉప సర్పంచ్



ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు, ఏసు క్రీస్తు జనన బోధన సందేశం విన్న అనంతరం వారు మాట్లాడు తూ ఏసు క్రీస్తు ప్రభువు మానవులపై చూపిన ప్రేమ ,దయ, శాంతి మార్గాలు అనుసరిస్తూ మానవులు ప్రతీ ఒక్కరూ ఒకరి పట్ల ఒకరికి సహోదర ప్రేమ చూపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు టి రానా ప్రతాప్ సింగ్, జి రఘు బాబు, బి వేణు గోపాల్, బి విజేత, వంశీ బోయిని కృష్ణ పాల్గొన్నారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన సబితా ఇంద్రారెడ్డి



**జనోదయ: రాజేంద్రనగర్**

క్రైస్తవ సోదర సోదరీమణులకు మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. గురువారం మాజీ కౌన్సిలర్ కే. సౌభాగ్య సబితా ఇంద్రారెడ్డి చేత కేక్ కట్ చేయించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి పి. కార్తీక్ రెడ్డికి క్రిస్మస్ వాగ్దానం అందజేశారు. శాంతి, ప్రేమకు చిహ్నంగా జరుపుకునే క్రిస్మస్ పండుగ ప్రజల జీవితాలలో సుఖశాంతులను తేవాలని సబితా ఇంద్రారెడ్డి ఆకాంక్షించారు.